## గ్రామీణులకు కంటి వెలుగు ఎంతో ఉపయోగం : ఎంపీడీఓ

**కొందుర్గు, జనవరి 20, (ప్రభాతవార్త) :**
మారుమూల గ్రామీణ ప్రజలకు కంటి వెలుగు పథకం ఎంతో ఉపయోగం అని కంటి ఇబ్బందులున్నా వారు పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ ఆంజనేయులు ప్రజలను కోరారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రానికి చౌదరిగూడెం ఎంపీడీఓ మహేష్‌బాబుతో కలిసి పర్యావేక్షించారు. అక్కడ డాక్టర్లు ఇద్దరు ఎంపీడీఓలకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడుతూ మీ చుట్టూ పక్కల వారు పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తబుస్సుమ్, మాజీజ ఎంపీటీసీ కావలి యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సురేఖ, ఎంపీహెచ్ఓ ప్రభులింగం, వైద్య సిబ్బంది రాఘవులు, మహేష్, సుజానాతో పాటు ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

## అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు



మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎదులాబాద్ గ్రామ వార్డుసభ్యులు

**ఘట్‌కేసర్, జనవరి 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామ పంచాయతీలో నకిలీ అనుమతి పత్రాలు, రశీదులు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్, పలువురు వార్డుసభ్యులు శుక్రవారం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యను కలిసి ఫిర్యాదు చేశారు. ఎదులాబాద్ పంచాయతీ పరిధిలోని సర్వేనంబర్లు 74, 75, 76లలోని నీమ్ నెస్ట్, సర్వేనంబర్లు 402, 405, 409 నుంచి 412 వరకు ఉన్న రేణుక సహస్ర ఇన్ఫ్రా వెంచర్లలో ఏలాంటి అనుమతి లేకుండా నిరా మ్రణాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామ సర్పంచ్, కార్యదర్శి, బిల్‌కలెక్టర్‌లకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని దీంతో పంచాయతీ ఆధాయానికి దాదాపు రూ.20 లక్షల రుపాయలు గండి పడిందన్నారు. పంచాయతీలో జారీ చేసిన నకిలీ అనుమతి పత్రాలు, నకిలీ రశీదులు బాధితుల ద్వారా బయటకు వస్తున్నాయని పలువురి దగ్గర ఇళ్ల నిర్మాణాల అనుమతి కోసం బిల్‌కలెక్టర్ డబ్బులు వసూలు చేసినట్లు నిర్మాణదారులు చెబుతున్నారని పేర్కొన్నారు. 2021 జూన్ నుంచి ఇప్పటి వరకు గ్రామసభలు నిర్వహించడం లేదని సభపై సర్పంచ్, కార్యదర్శులను ప్రశ్నిస్తే గ్రామ సభలు నిర్వహించామని పైఅధికారులకు నివేదిక పంపామని అవాస్తవాలు చెబుతున్నారని తెలిపారు. గతంలో ఘట్‌కేసర్ యూబిఐ అధికారులు మహిళా పొదుపు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఎన్‌ఆర్‌ఈజిఎస్ ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర వ్యహించిన ఫోటోలను పంపించారని తెలిపారు. గత 10 రోజుల క్రితం డీపీఓకు ఫిర్యాదు చేసినప్పటికి స్పందన లేదని, బిల్‌కలెక్టర్‌ను విధుల నుంచి తొలగించాలని పంచాయతీ సమావేశంలో తీర్మాణం చేసి పత్రాలను డీపీఓకు అందజేశామని ఏలాంటి చర్యలు తీసుకోలేదని అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, బేలె సురేశ్, భర్తకు గణేశ్‌లు ఏసీని కోరారు.

### ఇంటర్మీడియెట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపాల్ సత్యనారాయణ

**మొయినాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూలో గల గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ వార్త పత్రికతో మాట్లాడుతూ తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రతిభా కళాశాలల్లో (సి.వో.యి,) ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోరకు 2022, మరియు 2023 వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్డులు ప్రవేశపరీక్ష కోరకు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు, ప్రభుత్వం కల్పిస్తున్న అద్భుతమైన అవకాశమని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ఈ ప్రతిభా కళాశాలల్లో ఉచ్చిత వసతి సౌక ర్యంతో పాటు ఉచ్చిత ఇక్షణ సామాగ్రి కూడ ఇవ్వబడుతుందని తెలిపారు, సాదారణ ఇంటర్మీడియట్ భోదనతో పాటుగా ప్రతీభావంతులైన, అనుభవజ్ఞానులైన, పాఠాల్లో నిపుణులైన అత్యుత్తమ అధ్యాప కులచే ఐఐటి మరియు నీట్ పరీక్షల కోరకు, ఇవ్వబడునని తెలిపారు, నిరంతరం వ్యక్తిగత పర్యావే క్షణలో వ్యక్తిత్వ శిక్షణ, అత్యుత్తమ విద్యాభోధనవలన, ప్రతి సంవత్సరం వందాలాది మంది నిరుపేద విద్యార్దీనీలను, విద్యార్డులను ఐఐటి కళశాలల్లో ఎంబీ.బి.ఎస్ కోర్సుల్లో ప్రవేశాలు పోందుతున్నారు, కావున అర్హులైన విద్యార్దినీ, విద్యార్డులు వెంటనే టీ.ఎస్.డబ్లూ.ఆర్.ఈ.ఐ.ఎస్. వెబ్‌సైట్‌ను సందర్శించి ఈ నెల 31.1.2023 తేదిలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చిల్కూర్ కళాశాల ప్రధానాచార్యులు వై.సత్యనారాయణ తెలిపారు,

# ఓటరు దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

### -కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లాలో రాబోయే 15 రోజుల్లో ఓటరు జాబితాలో ఉన్న పిఎస్‌ఈ ఎంట్రీలు వందశాతం ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవి కిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో జాతీయ ఓటర్ దినోత్సవం, పిఎస్‌ఈ ఎంట్రీ ధృవీకరణ ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటర్ ఐడితో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ...జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రతి జిల్లాలో ఎన్నికల కమిషన్ ద్వారా జారీ చేసిన సాంగ్‌ను మైక్‌ల ద్వారా వినిపించిన అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని 80 సంవత్సరాలు వయస్సు పైబడిన ఓటర్‌లను నూతన ఓటర్‌లను సన్మానించుకోవాలని కలెక్టర్‌లకు ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ అందించే ఓటరు పాటను స్థానిక కేబులు చానెళ్లలో సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సూచించారు. ఈ సంవత్సరం ఓటరు దినోత్సవం యొక్క థీమ్ నథింగ్ లైక్ ఓటింగ్, ఐఓట్ ఫర్ ష్యూర్ దీని ప్రకారం ప్రతి ఒక్కరూ ఎన్నికల సమయంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో మున్సిపాలిటీలో సైతం ఓటరు దినోత్సవం వేడుకలను నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ లింకేజ్ అనుసంధానం ప్రశంసనీయంగా ఉన్నదని, అర్బన్ ప్రాంతంలో ప్రణాళిక రూపొందించుకొని ఆధార్ లింకేజ్ ఎక్కువగా చేయాలని అధికారులను ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35వేల పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 12 లక్షల పిఎస్‌ఈ ఎంట్రీలను బూత్‌స్థాయి అధికారులు వందశాతం రాబోయే 15 రోజుల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ పూరినత చేయాలని, దానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ విజయంతం అయ్యే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. రెండు చోట్ల ఓటరు నమోదు ఉన్న 12 లక్షల కేసుల్లో దాదాపు 80శాతం మేర ఫిల్డ్ వెరిఫికేషన్ చేసే సమయంలో సమస్య పరిష్కారం అవుతుంది. కాబట్టి ఫీల్డ్ వెరిఫికేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో నూతనంగా ఓటరు నమోదు చేసిన అభ్యర్థులకు ఓటరు కార్డులు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్లకు చేరే విధంగా జిల్లా స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ...జిల్లాలో 68శాతం ఆధార్ లింకేజ్ పూర్తి అయిందని, రానున్న రోజుల్లో బిఎల్‌ఓల వారీగా రూట్ మ్యాప్ తయారు చేసి మానిటర్ చేసి పురోగతి సాధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని పట్టణాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి సాధిస్తామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవిన్యూ అధికారి అశోక్ కుమార్, ఎలక్షన్ డిటి రవీందర్, దత్తు, పాల్గొన్నారు.

## వంద శాతం పన్నులు వసూలు చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న డిపిఓ శ్రీనివాస్‌రెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 20,(ప్రభాతవార్త):**
గ్రామాల్లో ఇంటి పన్ను వంద శాతం పూర్తి చేయాలని డీపిఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ గ్రామ పంచాయితీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అన్నారు. ఇంటి పన్ను వంద శాతం పూర్తి చేసి గ్రామాభివృద్ధికి సహకరించే విదంగ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి నిధులు సేకరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న నిధులను గ్రామ పంచాయితీ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. నిధులు సక్రమంగ వినియోగించుకుంటే గ్రామం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓలు విసయ్‌కుమార్‌పాల్, లాలయ్య, సర్పంచ్‌లు గూడ వెంకటస్వామి, ఉప సర్పంచ్ అనిల్, పంచాయితీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

**-రూ.25లక్షల చెక్కును అందజేసిన సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర**
**-శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్ ప్రోత్సాహం..కృషి అభినందనీయం :సిపి**
**- పాల్గొన్న డిసిపి,ఎసిపి**




శామీర్‌పేట పోలీస్ కానిస్టేబుల్ ఎండి షరీఫ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో దాతల,పోలీసుల నుంచి అందిన ఆర్థిక సహాయం 25లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంధ్ర,పాల్గొన్న డిసిపి సందీప్,ఎసిపి రామలింగరాజు,సిఐ సుధీర్‌కుమార్,ఎస్‌ఐలు,సిబ్బంది

**శామీర్‌పేట, జనవరి 20, ప్రభాతవార్త**
శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో గత రెండేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఎండి షరీఫ్ గత నెలలో విధి నిర్వాణలో ఉండి రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో ఆ బాధిత కుటుంబాన్ని ఆదుకోవటానికి దాతల, పోలీసుల నుంచి 25లక్షల రూపాయలు సేకరించటం, ఆర్థికంగ చేయూత నివ్వటం అభినందనీయమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంధ్ర పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ ప్రోత్సాహంతో పిఎస్ ఎస్‌ఐలు, సిబ్బంది, పేట్‌బషీరాబాద్ డివిజన్ పోలీస్ సిబ్బంది, ఇతర దాతల సహకారంతో 25లక్షల రూపాయలు సేకరించటం ప్రశంసనీయమని బాధిత కుటుంబాన్ని ఆదుకోవటానికి కృషి చేసినందుకు సిఐ సుధీర్‌కుమార్‌ను పలువురిని సిపి అభినందించారు. శుక్రవారం సైబరాబాద్ సిపి పరిధిలోని బాలానగర్ డిసిపి కార్యాలయంలో బాధిత కుటుంబానికి దాతల, పోలీసుల నుంచి అందిన 25లక్షల రూపాయల చెక్కును సిపి స్టీఫెన్ రవీంధ్ర అందజేశారు. అయితే గత రెండేళ్ల నుంచి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా ఎండి షరీఫ్ పనిచేశారు. అయితే గత డిసెంబరు నెల 9వ తేదీన తెల్లవారు జామున విధి నిర్వాహణలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగ ఓ కారు ఢీకొనటంతో రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయం అయి నగరంలోని యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 10వ తేదీన మృతిచెందటం జరిగింది. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి కానిస్టేబుల్ స్థాయికి ఎదిగి తన కుటుంబం మొత్తంను తన జీతంతో పోషిస్తున్న షరీఫ్‌ను మృత్యువు కబలించటం బాధాకరం. ఈ విధారక సంఘటనకు చలించి శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్ ప్రోత్సాహంతో స్థానిక పోలీస్ సిబ్బంది, పేట్‌బషీరాబాద్ డివిజన్ పోలీస్ సిబ్బంది, ఇతర దాతల సహకారంతో 25లక్షల రూపాయలు సేకరించటం జరిగింది. ఆ రూపాయలకు సంబంధించి 25లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. బాలానగర్ డిసిపి కార్యాలయంలో సిపి స్టీఫెన్ రవీంధ్ర చేతుల మీదుగా చెక్కును వారికి అందజేశారు. కార్యక్రమంలో బాలానగర్ డిసిపి సందీప్, పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్, ఎస్‌ఐలు వీరశే ఖర్, రవి కుమార్, మునీందర్, చంద్రశేఖర్, అనిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం



నూతన మార్కెట్ పాలకవర్గ సభ్యులతో మంత్రి

**శంకర్‌పల్లి, జనవరి 20, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మార్కెట్ నూతన కమిటీ పాలక వర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరయ్యారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నూతన చైర్మెన్‌గా పాపారావు, వైస్‌చైర్మెన్‌గా వెంకటేష్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు బీడీఎల్ చౌరస్తా నుండి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎడ్ల బండి ర్యాలీలో పాల్గొని నూతన పాలకవర్గానికి విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ రైతు బాంధవునిగా, రైతుపక్షపాతిగా అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణ రైతు రాజ్యాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో శంకర్‌పల్లి రూపురేఖలు మారిపోయాయన్నారు. రానున్న రోజుల్లో నగరం ఇక్కడ వరకు విస్తరించబోతుందని, మహర్ధశ రాబోతుందన్నారు. రైతుబంధు ప్రారంభమైనప్పటి నుండి చేవెళ్ల నియోజకవర్గంలో 885కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందని, రైతుబీమా 53కోట్ల20లక్షలు అందించడం జరిగిందన్నారు. రైతుల పక్షాన ఢిల్లీలో పోరాడిన మహానాయకులు కేసీఆర్ అని కొనియాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని తమ రాష్ట్రాల్లో చేపడుతామని ఇటీవల మన రాష్ట్రానికి వచ్చిన ముగ్గురు ముఖ్యమంత్రులు చెప్పారని మంత్రి గుర్తు చేశారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి వలె పిలస్తే పలికే నాయకునిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఎదిగారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ధర్మన్నగారి గోవర్దన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్ కుమార్, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, సోసైటి చైర్మెన్ బద్ధం శశిదర్‌రెడ్డి, తహసీల్దార్ నహీముద్దీన్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మీర్జాగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం వైస్ ప్రెసిడెంట్ పొడవు శ్రీనివాస్, సర్పంచ్ ఏనుగు నర్సింహ్మారెడ్డి, మండల బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గండిచర్ల గోవర్దన్‌రెడ్డి, జిల్లా మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు బొల్లారం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, శంకర్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సభావత్ రాజునాయక్, మాణిక్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కావలి గోపాల్, మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్‌కన్నా, కౌన్సిలర్ రాధాబాలకృష్ణ, చంద్రమౌళి, శ్రీనాథ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంకట్‌రాంరెడ్డి, రజినిశ్రీనివాస్, షబానాబేగం, మైముద్, మహారాజ్‌పేట్ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, పర్వేద అనితసురేందర్‌గౌడ్, సంకేపల్లి సర్పంచ్ ఇందిరాలక్ష్మణ్, గాజులగూడ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, అలాన్‌ఖాన్‌గూడ సర్పంచ్ మౌనిక నరేందర్‌రెడ్డి, పర్వేద ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దాడులకు... ప్రతిదాడులు ఉంటాయి ఖబడ్దార్

**- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్**
**- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే అరాచకాలను ఎండగడతాం**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లిశంకర్

**షాద్‌నగర్, జనవరి 20, (ప్రభాతవార్త) :**
రాష్ట్రంలో అధికార పార్టీ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, ఇకపై వారు దాడులు చేస్తే ప్రతిదాడులు చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్దంగా ఉంటారు ఖబడ్దార్ అంటూ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో అధికార బీఆర్ఎస్ పార్టీ తీరుపై మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలో ప్రభుత్వం చేపట్టిన మార్కండేయ ప్రాజెక్టును పరిశీలించడానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు వాల్యానాయక్, రాములు తదితరులపై నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి అనుచరులు బీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం హెయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... అధికార పార్టీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నియోజకవర్గంలో మట్టి, ఇసుక దందాల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్న రౌడీ మూకలు సామాన్య ప్రజలపై కూడా దాడులకు దిగబడుతున్నారని ప్రస్తుత ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులపై దాడులకు పాల్పడటం పై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బిజినేపల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం, సుమారు 77 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 5 గ్రామాలు, 17 గిరిజన తాండల పరిధిలోని 7200 ఎకరాలకు సాగునీరు అందుతుందని, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నుంచి కాలువ ద్వారా 40 మీటర్ల ఎత్తున అరటీఎంసీ నీటితో ఈ పథకం చేపట్టబడిందని, అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న విధానాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారని ఇది జీర్ణించుకోలేక ఒక పథకం ప్రకారం టీఆర్ఎస్ గుండాలు దాడులుచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే అరాచకాలను ఎండగడతామని అన్నారు. బాధితులు ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించు కోవడం లేదని అదే అధికార పార్టీ గుండాలు ఎస్సీ, ఎస్టీ తప్పుడు కేసులు బాధితులపై పెట్టేందుకు సమయత్తం అవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ దాడులను తిప్పి కొడతామని, పోలీసుల నిర్లక్ష్యవైఖరిని కూడా ఎండగడుతామని అన్నారు. కేసీఆర్ ఆరాచక పాలన ఇంకెన్నాళ్లు సాగదని త్వరలోనే గద్దె దింపుతామని, గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాదయ్యయాదవ్, టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అందెమోహన్, గిరిజన నాయకులు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జంతు సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

**-జిల్లా కలెక్టర్ నిఖిల**



జంతు హింస నివారణ సంఘం కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:**
జంతు హింసకు పాల్పడకుండా, జంతువుల పట్ల కరుణతో ఉంటూ వాటిని సంరక్షించవలసిన అవసరం ప్రతి పౌరునిపై ఉందని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో జంతు సంక్షేమం కోసం ప్రతి పౌరుడు విధిగా పాటించాల్సిన నిబంధనలపై జంతు హింస నివారణ సంఘం రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జంతు సంరక్షణకు సేవచేయు వారికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడిన వారమవుతామని అన్నారు. వన్యప్రాణులు కనిపించినట్లయితే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి, వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించేందుకు సహకరించాలని ఆమె కోరారు. పక్షులు నివసించే ఆవాసాలైన వృక్షాల ు నరకరాదని, పశువుల ు, జంతువుల ు రవాణా చేసే క్రమంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనల ు పాటించాలని ఆమె తెలిపారు. వీధులలో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించి వాటికి ఆహారం, త్రాగునీరు అందించాలని సూచించారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయించాలని ఆమె తెలిపారు. పెంపుడు జంతువుల ు అమ్ముట, కొ ంట వాటి సంతాన అభివృద్ధి చేసి వ్యాపారం చేయువారు తప్పని సరిగా జంతు సంరక్షణ బోర్డు ుండి రిజిస్ట్రేషన్ పొందాలని ఆమె సూచించారు. నిబంధనలు ఉల్లంగించినట్లయితే శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, డిఆర్ఓ అశోక్‌కుమార్, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## స్కాలర్‌షిప్స్,ఫీజురీయంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

**-బిజెవైఎం, బిజెపి నాయకుల రాస్తారోకో..దిష్టిబొమ్మ దగ్దం**



శామీర్‌పేట రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేసి దిష్టిబొమ్మను దగ్దం చేసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ధి శ్రీనివాస్, బిజెపి,బిజెవైఎం నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 20, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్స్,ఫీజురియంబర్స్‌మెంట్ పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి, బిజెవైఎం నాయకులు శామీర్‌పేట రాజీవ్‌రహదారిన రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. శుక్రవారం శామీర్‌పేట రాజీవ్‌రహదారిన బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించి నిరసనలు తెలిపి దిష్టిబొమ్మను దగ్దం చేశారు. మండల బిజెవైఎం ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజురియంబర్స్‌మెంట్ అందజేయటంలో నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని లేకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాజకీయాలు చేస్తూ నిరుపేదలను విద్యకు దూరం చేస్తున్నట్లు ఆయన విమర్శించారు. విద్యార్థులను కళాశాలల యాజమామాన్యాలు ఆర్థికంగ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా విద్యార్థులకు మద్దతుగా బిజెవైఎం, బిజెపి తమ పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని బిజెపి, బిజెవైఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాల బిజెపి అధ్యక్షులు కె.యాదగిరి, ఎన్.శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎం.అశోక్, మండల నాయకులు డి.పవన్‌గౌడ్, కె.నర్సింగ్‌రావు, జిల్లా బిజెవైఎం నాయకులు బి.శివ, శరత్, సాయిగౌడ్, రాజు, శ్రీనివా స్, వినోద్, సాయిబాబు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 20, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా దేవరయాంజాల్‌లోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో 5వ బ్యాచ్ శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నట్లు ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామరావు సూచించారు. శుక్రవారం ఆయన పేర్కొంటూ జిల్లా పరిధిలోని దేవరయాంజాల్ ఎస్సీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వృత్తినైపుణ్య శిక్షణ కేంద్రంలో నిర్వహించబడుతున్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో వివిధ ట్రేడులలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్, మొబైల్ సర్వీసింగ్, డొమెస్టిక్ ఎలక్ట్రిషియన్, సోలార్ టెక్నిషియన్, సిసి టివి కెమెరా ఇన్‌స్టాలేషన్, రిపేరింగ్ పలు ట్రేడులలో శిక్షణ ఇవ్వటం జరుగుతుం దన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆయా సంబంధిత ట్రేడులలో శిక్షణ పొందటానికి ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇతర మరిన్ని వివరాలకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో స్వయంగా లేదా 9701214073, 9290217274 ఫోన్‌నెంబర్లలో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## కంటివెలుగుతో దృష్టి లోపాలు దూరం: చైర్‌పర్సన్



ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాలులో నేత్ర పరీక్షలను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 20, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీలో మూడునెలల పాటు కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన రెండోవిడత కంటివెలుగు శిభిరాన్ని శుక్రవారం ఆమె, కమీషనర్ పి.వేమనరెడ్డితో కలిసి సందర్శించారు. కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు అవసరమైన వారికి కళ్లజోళ్లు, నేత్రచుక్కల మందు పంపిణీ చేస్తారని 18 సంవత్సరాలు పైబడిన వారు కంటివెలుగును వినియోగించుకొని మున్సిపల్‌లో 3 నెలల పాటు అన్ని వార్డుల్లో శిభిరం ఉంటుందని ఆమె తెలిపారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, వైద్యులు ఫణీంద్రరెడ్డి, విమల, శిరీష, ఎఎన్ఎంలు రాజేశ్వరీ, విజయ, మాజీ సర్పంచ్ వెంకటేశ్, మాజీ ఎంపిటిసి రమేశ్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, రాం చంద్రారెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు చంద్రశేఖర్, బంగారుబాబు,

## కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి సేవలో మాజీ మేయర్



కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న హైదరాబాద్ మాజీ మేయర్ బండి కార్తీక చంద్రారెడ్డి

**కీసర, జనవరి20, ప్రభాతవార్త:**
తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వస్వామిని గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బండి కార్తీక చంద్రారెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు మాజీ మేయర్,బిజెపి రాష్ట్ర నాయకులు బండి చంద్రారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించాక మహ మండపంలో అర్చకులు ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం అందజేశారు..ఆలయ చైర్మన్ తటాకం రమేష్ శర్మ వారిని శాలువాతో సన్మానించారు.

## ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో రమేష్ మహరాజ్ భేటీ



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని వారి నివాసంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు ,తాండూరు ఇంచార్జీ ఎం.రమేష్ మహరాజ్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా భేటిలో తెలంగాణ రాజకీయాలు,వర్ధమాన రాజకీయ అంశాలు చర్చించామన్నారు.ఈ సందర్భంగా తమ కుటుంబ సభ్యులు మాజీ మంత్రి మణిక్ రావు మహరాజ్,మాజీ మంత్రి చందూ మహరాజ్,మాజీ ఎమ్మెల్యే ఎం.నారాయణ రావుతో ఉన్న సన్నిహిత్యన్ని ఖర్గే గుర్తు చేసుకున్నారని రమేష్ మహరాజ్ తెలిపారు. ఇదే సందర్భంగా 2017లో తాండూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.సభ చాలా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారని కితాబిచ్చారని.అతి తొందరలో తెలంగాణ రాష్ట్రాంలో పర్యనకు వస్తానని అప్పుడు తాండూరుకి వస్తాను అని హామి ఇచ్చారని రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలని దిశానిర్దేశం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## పురోహితులకు బిజెపి నాయకుల సన్మానం



పురోహితులను సన్మానిస్తున్న కిసాన్‌మోర్చా నాయకులు

**దోమ.జనవరి 20 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో ఉన్న ఇద్దరు అన్నదమ్ములు బ్రాహ్మణ పురోహితులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కిసాన్‌మోర్చా నాయకులు సన్మానించారు.దోమ గ్రామానికి చెందిన జోషిశేశాద్రిరావు,జోషి చంద్రకాంతరావు ఇద్దరు అన్నదమ్ములు,వీరిలో పెద్దవారు అయిన శేశాద్రిరావు పూర్తిగా పురోహితం పెండ్లిళ్ళు,ఇతర శుభకార్యములు చేస్తు,చుట్టుపక్కల గ్రామాలలో పర్యటిస్తారు. ఇద్దరు అన్నతమ్ములను తెలంగాణకిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ ఆధ్వర్యములో తమ నివాసంలో వస్త్రాలు సమర్పించి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ పురోహితులు మంచి,చెడ్డలను చెప్పి ఆపని చేయడంయోగ్యమని దానిని నిర్వహించే విదానం తెలిపేవాడు బ్రాహ్మణులు అని అన్నారు.దైవానికి సేవ చేసే బ్రాహ్మణుడి ఆశీర్వచనం ఎంతో మంచిదని,ప్రతి ఒక్కరు భక్తిబావాలతో హిందు దర్మాన్ని కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమములో మోత్కూర్ సర్పంచ్ కేశవులు,ఓబిసి మోర్చా అధ్యక్షులు యాదయ్య,మహేశ్‌కుమార్, నర్సిములు, నందీశ్వర్,హరీశ్వర్,విజయకుమార్,రాజు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలపై ఎంపిఓ విచారణ..రికార్డుల స్వాధీనం

## -ఉపసర్పంచ్, కార్యదర్శుల వాగ్వావాదం



ఎదులాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు స్వాధీనం చేసుకుంటున్న ఘట్‌కేసర్ ఎంపీఓ నందకిశోర్

**ఘట్‌కేసర్, జనవరి 20, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామపంచాయతీలో అక్రమాలపై శుక్రవారం ఘట్‌కేసర్ ఎంపిఓ నందకిషోర్ విచారణ చేపట్టారు. సర్పంచ్, బిల్‌కలెక్టర్ కుమ్మక్కై ఇంటి నిర్మాణాల వ్యవహారంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని పలు వెంచర్లలో అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని మెజారిటీ వార్డుసభ్యులు ఇటీవల మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. డీపీఓ రమణామూర్తి చేరుకొని విచారణ జరిపి పూర్తి నివేదికను అందజేయాలని ఘట్‌కేసర్ మండల పంచాయతీ అధికారి నందకిషోర్‌ను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం ఆయన పంచాయతీ కార్యాలయంలో ప్రజాప్రతినిధుల సమక్షంలో విచారణ జరిపారు. గ్రామపంచాయతీ అనుమతుల రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, పన్నుల వసూళ్లకు సంబంధించిన రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అనుమతులు, ఆన్‌లైన్ బుక్, ఐఆర్‌ల నిర్వహణ సక్రమంగా లేదని బిల్‌కలెక్టర్ తప్పుడు పత్రాలు, నకిలీ రశీదులు జారీ చేస్తున్నారని వార్డుసభ్యులు ఎంపిఓ దృష్టికి తీసుకువెళ్లారు. అక్రమ నిర్మాణాల వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, పలువురి నుంచి ఇంటి నిర్మాణాల అనుమతుల కోసం డబ్బులు వసూలు చేసి అనుమతి ధరఖాస్తులను మాయం చేశారని ప్రొసీడింగ్స్ ఇవ్వకుండా జాప్యం చేస్తుండటంతో బాధితులు బయటకు వచ్చి చెబుతున్నారని పేర్కొన్నారు. ఐఆర్ బుక్స్ జిరాక్స్ ఇవ్వాలంటూ వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. సర్పంచ్, బిల్‌కలెక్టర్‌పై పలు అభియోగాలు చేస్తూ వార్డుసభ్యులు ఎంపిఓకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కార్యదర్శి ఉష ప్రజాప్రతినిధులను దొంగలు అని వ్యాఖ్యలు చేశారంటూ ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వర్‌రావు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎంపిఓ నందకిషోర్ రికార్డులను స్వాధీనం చేసుకొని అన్ని తనిఖీ చేసిన అనంతరం పూర్తి నివేదికను డిపీఓకు అందజేస్తానని విలేకరులకు తెలిపారు. వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, బేలె సురేశ్, భర్తకు గణేశ్, మండల కోఆప్షన్‌సభ్యులు ఇక్బాల్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్ తదితరులు ఉన్నారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జనవరి 20 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన అక్కారం అనసూయ నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మరణించింది. విషయం తెలుసుకున్న సేవారత్న రాష్ట్ర అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్ శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.4వేల ఆర్థిక సహాయం అందించారు. వీరితో పాటు నాయకులు బిక్షపతి, మల్లేశం, నర్సింలు, మల్లయ్య, పెద్దబాలయ్య, కనకయ్య, పర్శరాంలు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం

**మర్కుక్, జనవరి 20 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన అక్కారం అనసూయ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలు శుక్రవారం బాధితకుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అనసూయ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. వారివెంట కర్రోళ్ళ నర్సింలు, శ్రీగిరిపల్లి కృష్ణ, కర్రోళ్ళ మల్లేష్, మొద్దు మల్లయ్య, మహేష్, మల్లేష్, బాలకృష్ణ, సర్దాని మహేష్, శ్రీశైలం, స్వామి, పోచయ్య, సాయిలులు ఉన్నారు.

### మృతురాలి కుటుంబానికి చేయూత

**జగదేవ్‌పూర్, జనవరి 20 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన గువ్వ కిష్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరిరవి మృతురాలి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు పిట్టల అంజయ్య, కో-ఆప్షన్ సభ్యుడు నర్ర కనకయ్య, మాజీ సర్పంచ్ గువ్వ పోచయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కృష్ణ, నాయకులు నర్ర నర్సింలు, గువ్వ రాములు, గువ్వ కనకరాజు, కర్ణాకర్, నర్సింలు, రాజు, కె.ఐలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### పార్థివేశ్వర ఆలయంలో అన్నదానం

**గజ్వేల్, జనవరి 20 (ప్రభాతవార్త):** గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో గల శ్రీ పార్థివేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం మాస శివరాత్రి పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాచగిరి దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సీనియర్ నాయకులు చేతిరెడ్డి లింగారెడ్డిలు మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని, మాస శివరాత్రి రోజున అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుందన్నారు. అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు విట్టల్ పంతులు, ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూర ఆంజనేయులు, చందా నాగభూషణం, ప్రొద్దుటూరు విశ్వనాథం, సాయిరెడ్డి, దొంతుల సత్యనారాయణ, తుమ్మ నర్సింలు, డాక్టర్ సత్య నారాయణ, భక్తులు పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం అందజేసిన ఆత్మ కమిటీ డైరెక్టర్

**గజ్వేల్, జనవరి 20 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన చిలసారం నర్సింలు బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ లక్ష్మక్కపల్లిలోని ఆర్‌విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి ఆసుపత్రికి వెళ్ళి వైద్య ఖర్చుల నిమిత్తం నర్సింలుకు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు.

### తోటి ఉద్యోగులు అపదలో ఉంటే అదుకుంటాం

**సిద్దిపేట రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్‌లో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న చరణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఉద్యోగులు చలించారు. యూనియన్ ఉద్యోగులు తలఇంతా విరాళాలు అందించి బాధిత కుటుంబానికి శుక్రవారం పరామర్శించి రూ. లక్ష 16 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. చరణ్ మృతి బాధకరమన్నారు. బాధిత కుటుంబాన్ని అదుకునేలా మంత్రి హరీష్‌రావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ దృష్టికి తీసుకెళ్తామని సంఘం ప్రతినిధులు తెలిపారు. టీఎన్జీవోస్ ఉద్యోగులు అపదలో ఉన్నప్పుడు తోటి ఉద్యోగులు ముందుకువచ్చి అదుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోల అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్‌రెడ్డి, సహాధ్యక్షులు నిమ్మ సురేందర్‌రెడ్డి, సుమన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, సలావుద్దీన్ పాల్గొన్నారు.

### రిపబ్లిక్ డేను మరింత ఉత్సాహంగా జరుపుకొండి

నాగారం జనవరి20,ప్రభాతవార్త : ప్రజాదరణ పొందిన తమ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్‌ను జనవరి 15 మొదలుకుని జనవరి 20 వరకు 14 నుండే 24 గంటల ముందస్తు యాక్సెస్‌ను ప్రైమ్ సభ్యులకు కల్పిస్తున్నట్లు అమేజాన్ ప్రకటించింది.హస్తకళలవారు మరియు నేతపనివారు మహిళా ఎంట్రెప్రెన్యూర్లు,స్టార్ట్ అప్‌లు బ్రాండ్‌లు,వినియోగదారుల ఎలక్ట్రానిక్స్,కిరాణా సామాగ్రులు,ఫ్యాషన్ ఇంకా మరెన్నో విభాగాలకు చెందిన విక్రేతలు అందించే లక్షలాది వస్తు సామాగ్రుల నుండి కష్టమర్లు షాపింగ్ చేసుకోవచ్చుని వెల్లడించింది.

### 23న మెదక్‌లో రౌండ్ టేబుల్ సమావేశం

**మెదక్, జనవరి 20 ప్రభాతవార్త:** ఈ నెల 23వ తేదీన మెదక్ పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు శుక్రవారం మాట్లాడుతూ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, చెట్లపల్లి యాదగిరి మాదిగలు మాట్లాడుతూ రాష్ట్రంలో అనాధల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అనాధ పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం విస్మరించిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అనాధల హక్కులను నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనాధబాలల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పరశరాములు మాదిగ, పోడేటి శంకర్‌మాదిగ, సత్యనారాయణమాదిగ తదితరులు పాల్గొన్నారు.

### దేశంలోనే ఆదర్శంగా వంటిమామిడి కూరగాయల మార్కెట్‌ను నిలుపుతాం : జహంగీర్

**ములుగు, జనవరి 20 (ప్రభాతవార్త):** దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా వంటిమామిడి కూరగాయల మార్కెట్ నిలుపుతామని మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ముదిరాజ్ సంఘం సభ్యులు చైర్మన్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తనను మూడవసారి మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా నియమించినందుకు మార్కెట్‌ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. మార్కెట్‌ను కెసిఆర్ దేశంలోనే అతిపెద్ద మార్కెట్‌గా తీర్చిదిద్దాలని చెప్పడం జరిగిందన్నారు. నిర్మాణం కోసం టెండర్లు పూర్త య్యాయని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే పనులు కూడా మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. ఇక్కడికి ఇప్పటికే ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులు కూరగాయలు కొనుగోలు చేయడానికి వస్తున్నారని, వ్యాపారస్తులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వస తులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ యువ నాయకుడు జుబేర్, డైరెక్టర్లు తారక సురేష్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పాల్గొన్నారు.



లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న మహిళలు

### శ్రీవిద్యాసరస్వతి క్షేత్రంలో

## వైభవంగా మూలనక్షత్ర పూజలు

**వర్గల్, జనవరి 20 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం మూలనక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, చండీ హోమం, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదటగా అమ్మవారి మూలనక్షత్ర మహోత్సవానికి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి అంకురార్పణ చేశారు. మూల నక్షత్ర మహోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### బిజెవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



వర్గల్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెవైఎం నాయకులు

**వర్గల్, జనవరి 20 (ప్రభాతవార్త):** బిజెవైఎం రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు తెలంగాణలో 18 లక్షలకు పైగా ఉన్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వర్గల్‌లో బిజెవైఎం నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు కుమ్మరి రమేష్, ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్‌యాదవ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం ఉపాధ్యక్షుడు మహేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి కిచ్చుగారి పాండు, వర్గల్ బూత్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, సాయియాదవ్, బన్నిరెడ్డి, ఎర్రవల్లి మధు, కనకయ్య, సాయి, యాదగిరి, శివరాజ్, నర్సింలు, మహేష్, వంశీ, ఎర్రవల్లి మధుగౌడ్ పాల్గొన్నారు.

### పీఠాధిపతి మాధవానందస్వామికి ఆహ్వాన పత్రిక అందజేత

**మెదక్, జనవరి 20 ప్రభాతవార్త:** శివ్వంపేటలో నిర్మించిన అత్యంత శక్తిపీఠంగా పిలవబడే శ్రీ భగళాముఖి దేవాలయం (శక్తిపీఠం)లో ఫిబ్రవరి 8, 9, 10వ తేదీల్లో జరిగే అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావాలని మాధవానందస్వామికి శివ్వంపేట శక్తిపీఠం ట్రస్టు అధ్యక్షులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. కామారెడ్డి నగరంలో ఉన్న పీఠాధిపతులు మాధవానంద స్వామిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ మాట్లాడుతూ పరమహంస పర వ్రాజకులు మాధవానందస్వామిని కలవడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తమ ఆహ్వానాన్ని అనుగ్రహించి ఈ మహోన్నత కార్యక్రమానికి తప్పకుండా వస్తానన్నారని ఆయన తెలిపారు. ఆయన వెంట ప్రముఖ వేదపండితులు బ్రహ్మశ్రీ గంగవరం నారాయణశర్మ ఉన్నారు.

### ఎబివిపి సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా ఆకాష్

**కంగ్టి, జనవరి20 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని గాజుల్‌పాడ్ గ్రామానికి చెందిన ఆకాష్‌ను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సంగారెడ్డి జిల్లా కన్వినర్‌గా ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆకాష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కన్వినర్‌గా ఎన్నుకున్నందుకు తోటి విద్యార్థులకు, ఏబీవీపీ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికతో తనపై మరింత భారం పెరిగిందని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడటానికి ముందుంటానన్నారు. 2019వ సంవత్సరం నుండి ఏబీవీపీలో కొనసాగుతూ కళాశాల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వెళ్లడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు.

### భాగస్వామ్యంతో అనుబంధాన్ని మరింత పెంచుతుంది

శామిర్‌పేట జనవరి20,ప్రభాతవార్త : పరిమితి ఎడిషన్ బాటిళ్లను విడుదల చేయడానికి బిస్లరీ రాబోయే చలనచిత్రాలు వాల్తేరు వీరయ్య,వీరసింహ రెడ్డిల కు సంబంధించిన మైత్రీ మూవీ మేకర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది.ఈ అనుబంధంలో భాగంగా వాల్తేర్ వీరయ్య,వీర సింహరెడ్డి పరిమిత ఎడిషన్ బాటిళ్ల 500 ఎంఎల్,1లీటర్‌లలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మార్కెట్‌లలో అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.ఈ భాగస్వామ్యం బిస్లరీ స్థానిక వినియోగదారుల మధ్య బ్రాండ్ అనుబంధాన్ని మరింత పెంచడానికి వీలుగా రూపొందించబడింది.

### మల్లన్న సన్నిధిలో హైకోర్టు న్యాయవాది ప్రత్యేక పూజలు

**కొమురవెల్లి, జనవరి 20, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని హైకోర్టు న్యాయమూర్తి సురపల్లి నందామాధవ్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారికి అభిషేకం, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో అలయ ఈవో బాలాజీ, ఏసీపీ సతీష్,సీఐ శ్రీనివాస్,అలయ చైర్మన్ గీసభిక్షపతి,ఒగ్గుపూజారులు, పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాలకు చేయూత

**మిరుదొడ్డి, జనవరి 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్వాల ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన మాధవరెడ్డి సొంత నిధుల తో చేయూత అందించారు. స్వంత ఊరికి ఏదైనా మంచి పని చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కూర్చొని విద్యాను అభ్యసిం చేందుకు 20 డ్యూయల్ డెస్కులతో పాటు చేతులు కడుక్కునేందుకు మంచి నీటి నల్లాలు, ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. పాఠశాలకు మాధవరెడ్డి చేయూతనందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ దిలీప్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే గుర్తింపు



పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 20, ప్రభాతవార్త:**
క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుడ్యానికి దోహదపడుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 8వ వార్డులోని కొండాపూర్ పుడమి స్కూల్‌లో శు క్రవారం ఖేల్‌ఉత్సవ్-2023 అంతర్ పాఠశాల క్రీడాపోటీలను ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరుగుతున్న క్రీడల్లో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ క్రీడాపోటీల్లో పాల్గొని ఉత్తమ ఆట తీరును ప్రదర్శించారు. ఈసందర్భంగా విచ్చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులను నిర్వహకులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ చిల్కూరి హేమలత గోపాల్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎస్ఐ మన్నె విజయకృష్ణమూర్తి, పుడమి స్కూల్ డైరెక్టర్ భాస్కర్, ప్రిన్సిపల్ అనిత, టీచర్లు జ్యోతి, కిరణ్‌కుమార్, మహతి, శ్రీశైలం, అశోక్‌రెడ్డి, రితిక పాల్గొన్నారు.

## మృతిచెందిన ఎస్ఐ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా



మృతిచెందిన షీటీం ఎస్ఐ బాలమల్లేశ్ భార్య రజినీకి ఎక్స్‌గ్రేషియా అందజేస్తున్న రాచకొండ సీపీ డిఎస్.చౌహాన్

**ఘట్‌కేసర్, జనవరి 20, ప్రభాతవార్త:**
రాచకొండ షీటీమ్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతిచెందిన ఎస్ఐ అబ్బసాని బాలమల్లేశ్ యాదవ్ కుటుంబానికి రాచకొండ అధికారులు భద్రత ఎక్స్‌గ్రేషియాను అందజేశారు. నేరెట్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో శుక్రవారం కమీషనర్ డిఎస్.చౌహాన్ మృతిచెందిన బాలమల్లేశ్ భార్య రజినీకి భద్రత నుంచి రూ.15,96,640లు, కార్పస్‌ఫండ్ నుంచి మరో రూ.69,800ల చెక్కులను అందజేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన బాలమల్లేశ్ గత సెప్టెంబర్ 6న గుండెపోటుతో మృతిచెందారు. ఈమేరకు ఆయన రాచకొండ అధికారులు ఆయన కుటుంబానికి అందాల్సిన ఎక్స్‌గ్రేషియాను చెల్లించి భరోసా కల్పించారు. ఆయన కుటుంబానికి ఉద్యోగం, పెన్షన్ వచ్చేలా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## మున్సిపల్‌లో వార్డుల వారీగా కంటి వెలుగు కార్యక్రమం

**ఘట్‌కేసర్, జనవరి 20, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారిగా కంటివెలుగు కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మున్సిపల్, వైద్యఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో 18 వార్డులో కంటివెలుగుకు అవసరమైన సదుపాయాలు కల్పించారు. ఇందుకోసం వార్డు అధికారులకు బాధ్యతలు అప్పగించి ప్రజలకు కంటిపరీక్షలు చేసి కళ్లజోళ్లు అందించేలా ఏర్పాట్లు చేశారు. 1వ వార్డులో 19న కొండాపూర్ కమ్యూనిటీహాలు, 20న ఎన్ఎఫ్‌సీ నగర్ కమ్యూనిటీహాలు, 2వార్డు పరిధిలో 23 నుంచి 25 వరకు ఎఫ్‌సీ నగర్ కమ్యూనిటీహాలు, 3వవార్డులో 27 నుంచి 31 వరకు ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాలులో, 4వవార్డులోని మైసమ్మగుట్ట బాలురవసతిగృహంలో ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు, 5వవార్డులోని శివారెడ్డిగూ కమ్యూనిటీహాలులో ఫిబ్రవరి 6 నుంచి 8 వరకు, 6వవార్డులో బ్రూక్‌బాండ్‌కాలనీ ద్వాక్రాభవనంలో 9నుంచి 14వరకు, 7వ వార్డులో గాంధీనగర్ కమ్యూనిటీహాలులో 15 నుంచి 17వరకు, 8వవార్డులో కొండాపూర్ కమ్యూనిటీహాలులో 20 నుంచి 22 వరకు, 9వ వార్డులో ఇడబ్ల్యుఎస్‌కాలనీ ఉర్దూమీడియం స్కూల్‌లో 23 నుంచి 27 వరకు 10వ వార్డులో ఉర్దూమీడియం స్కూల్‌లో 28 నుంచి మార్చి 3వరకు, 11వవార్డులో అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీహాలులో 6 నుంచి 9 వరకు, 12 వార్డులో అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీహాలులో 10 నుంచి 14 వరకు, 13వ వార్డులో బుగ్గనగర్ సెయింట్‌అంథోనీస్‌స్కూల్‌లో 15 నుంచి 17 వరకు, 14వ వార్డులో గౌడ సంఘం కమ్యూనిటీహాలులో 20 నుంచి 23 వరకు, 15వ వార్డులో గౌడ సంఘం కమ్యూనిటీహాలులో 24 నుంచి 28 వరకు, 16వ వార్డులో బాలాజీనగర్ బస్తీదవాఖానాలో 29 నుంచి ఏప్రిల్ 4 వరకు, 17వ వార్డులో బాలాజీనగర్ బస్తీదవాఖానాలో 4 నుంచి 11 వరకు, 18వ వార్డులో ఇడబ్ల్యుఎస్‌కాలనీ ఉర్దూమీడియం స్కూల్‌లో ఏప్రిల్ 12 నుంచి 17 వరకు జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి తెలిపారు.

### అద్రాస్‌పల్లిలో ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

**శామీర్‌పేట, జనవరి 20, ప్రభాతవార్త**
అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన యువకుడు నారని సందీప్ (17) వ్యవసాయ పొలం వద్దగల సామాగ్రి గదిలో రేకుల ఇనుపరాడ్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గురువారం రాత్రి ఈ సంఘటన జరిగినట్లు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన నారని సందీప్ గత రెండేళ్ల నుంచి ఖాళీగ ఉంటున్నారని, అతని తండ్రి నర్సింలు గురువారం రాత్రి 8.30గంటల ఇంట్లో ఖాళీగ ఉండే బదులు ఏమైనా పని చూసుకోవచ్చు కదా అని మందిలించినట్లు తెలిపారు. దీంతో అదే రాత్రి 10.30గంటల సమయంలో ఇంటి నుంచి సందీప్ బయటకు వెళ్లినట్లు తెలిపారు. ఎంత సేపటికి కూడ ఇంటికి తిరిగి రాలేకపోవటంతో అనుమానం వచ్చి సందీప్ కోసం వెతుకుతుండగ, వారి వ్యవసాయ పొలం వద్ద గల సామాగ్రి పెట్టె గదిలోని రేకుల ఇనుపరాడ్‌కు చున్నీతో ఉరివేసుకున్నట్లు తెలిపారు. అయితే వెంటనే సందీప్‌ను కింది దింపి అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించగ డాక్టర్ పరిశీలించి అప్పటికే సందీప్ మృతిచెందినట్లు తెలిపారని పోలీసులు తెలిపారు. ఖాళీగ ఇంట్లో ఉంటున్నావు,పనిచూసుకోవచ్చని అనటం మందలించటంతోనే సందీప్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువు ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, జనవరి 20, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో చెరువు ఆక్రమణపై శుక్రవారం ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణగౌడ్ మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్వేనంబర్ 175 లోని చెరువును ఆక్రమించి హెచ్ఎండిఏ లేఔట్ చేస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీకి మాత్రం సర్వేనంబర్ 176 లో లేఔట్ చేస్తున్నామని పత్రాలు అందజేసి 175 సర్వేనంబర్‌లోని చెరువును ఆక్రమించి ప్లాట్లు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేసినప్పటికి గ్రామకార్యదర్శి పట్టించుకోవడం లేదని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వెంకటాపూర్ పరిధిలో హెచ్ఎండిఏ మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా రోడ్డు పక్కన అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, పలుచోట్ల జిప్లస్‌టు భవనానికి అనుమతి తీసుకొని జిప్లస్3, 4, 5 నిర్మాణాలు చేసుకుంటున్నారని దీంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతుందని తెలిపారు. అనుమతికి మించి ఎక్కువ అంతస్తులు నిర్మించి అక్రమంగా హస్టళ్లకు అద్దెకు ఇస్తున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ కలెక్టర్‌ను కోరారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

**తలకొండపల్లి జనవరి20,ప్రభాతవార్త :**
సిఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన రాంరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరూన 24వేల ఐదు వందల రూపాయలను చెక్కును నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీ షిరిడి సాయి ఆహ్వానం పత్రిక విడుదల




శ్రీ షిరిడి సాయిగోడ పత్రికను విడుదల చేస్తున్న సర్పంచ్

**నందిగామ జనవరి20,ప్రభాతవార్త :**
నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయి నాథ్ విగ్రహా ప్రతిష్టా మహోత్సవ ఆహ్వానం గోడ పత్రికను శుక్రవారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి విడుదల చేశారు. ఈ నెల 24 నుండి 26 వరకు విగ్రహా ప్రతిష్ట వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని శ్రీ శివరామాంజనేయులు స్వామి దేవాలయం పరిసరాల్లో శ్రీ షిరిడి సాయి ఆలయాన్ని దాతలు తాంద్ర వకుళాదేవి, కి.శే తాంద్ర శ్యాంసుందర్ రెడ్డి కుమారులు తాంద్ర అమూల్య రామక్రిష్ణా రెడ్డి, అర్చన గోపాల్ రెడ్డిలు స్వంత ఖర్చులతో నిర్మించారు. వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య మూడు రోజుల పాటు కొనసాగే విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని ఆలయ నిర్మాణ దాతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కోండ కుమార్ గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘం వడ్ల శంకరయ్య చారి, జిల్లెల పెంటారెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకుడు తుప్పుడు నర్సింహా, గ్రామయువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జనవరి20,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలం గౌరిపల్లి గ్రామపంచాయతీకి చెందిన వస్పుల పద్మమ్మ కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన వస్పుల మల్లేష్ గత 20 రోజులుగా అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆ కుటుంబానికి తన ఐక్యత ఫౌండేషన్ ద్వారా 5వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ జల్లెళ్ల అంజయ్య, గ్రామ యువకులు బండారి వెంకటేష్ ,బండారి సురేష్, ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్, మేక భరత్ రెడ్డి, బోల్లమ్ శివ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా జంగయ్యయాదవ్ నియామకం



జంగయ్యయాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం, జనవరి 20 ప్రభాతవార్త**
యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన బేత జంగయ్యయాదవ్‌ను నియమిస్తూ టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహా ఆధ ్వర్యంలో జరిగి న ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్, వార్డు సభ్యులు సంగెం మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షుడు కందుకూరి బాలరాజు, ఉపాధ్యక్షులు జమ్మ గుండాలు, యూత్ ప్రెసిడెంట్ ముంత గణేష్, ముచ్చర్ల మహే ష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుస్స జంగారెడ్డి, బాన్నే జంగయ్య, బండ రాజు, మక్కపల్లి పవన్, బండ రాజు, మక్కపల్లి పవన్, క్రాంతి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుమ్మడవెళ్ళిలో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



గుమ్మడవెల్లిలో బిఆర్ఎస్ నాయకుల ప్రెస్‌మీట్

**కందుకూరు, జనవరి 20, ప్రభాతవార్త:**
కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో 21 వ తేదీ శనివారం జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నె జయేందర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం గుమ్మడవెళ్ళి గ్రామంలో జెడ్‌పిటిసి బొక్క జంగారెడ్డి, ఎంపి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చెర్మెన్ డి చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. స్తానిక శాసనసభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి సూచనమేరకు మండల పరిదిలోని మీర్ఖాన్‌పేట్, అకులమైలారం రాచులూరు, గూడూరు, లేమూరు, సరస్వతిగూడ, అగర్‌మియాగూడ, తిమ్మాపూర్, మాదాపూర్, జబ్బార్‌గూడ, బైరాగూడ, కొలన్ గూడ, బేగంపేట్, కటికపల్లి, అన్నోజిగూడ, బేగరికంచ, గుమ్మడవెల్లి, గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, పారీన నాయకులు, గ్రామ కమిటీలు, పార్టీ అభిమానుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ గ్రామాలకు సమందించిన సమ్మేళనం గుమ్మడవెల్లి గ్రామంలోని (అకులమైలారం వెల్లె దారి) కాకి సత్యనారాయన పంక్షన్‌హాల్ లో 21 వతేదీ శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యర్కమానికి ముఖ్య అథిదిగా రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి హాజరవుతారని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మంత్రి ఈకార్యక్రమంలో అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. కావున మండలంలోని బిర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, గ్రామకమిటీలు అనుబందకమిటీలు అభిమానులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయేందర్ కోరారు. మండల రైతుబందు సబితి కన్వీనర్ బిఅర్ క్రిష్ణరాంభూపాల్‌రెడ్డి, నాయకులు జి లక్ష్మినర్సింహ్మారెడ్డి, డి నందీశ్వర్, జి రాజు, సదానంద్, వెంకటేష్, దేవీలాల్ నాయక్, మస్కుబాబు, రాంరెడ్డి, అంజయ్య, శ్రీను, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పేరు జాతీయ స్థాయిలో వినిపించేలా విద్యార్థులు కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ నిఖిల**



విద్యార్థికి ప్రశంసా పత్రం, మెమెంటో అందజేస్తున్న కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:**
జీవితంలో ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిగమించి, వికారాబాద్ జిల్లా పేరు జాతీయ స్థాయిలో వినిపించేలా విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్మల్ జిల్లాలో జరిగిన సైన్స్ ఫెయిర్ లో జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లాకు చెందిన విద్యార్థులు కలెక్టర్ ు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇన్స్పైర్ విభాగం నుండి ఇద్దరు విద్యార్థులు, సైన్స్ ఫెయిర్ విభాగం ుండి ముగ్గురు జాతీయ స్థాయికి ఎంపిక కావడం సంతోషకరమైన విషయమని అన్నారు. సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులకు సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని అక్కడ వారి ప్రతిభను చాటి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా నుండి విద్యార్థులతో పాటు ఒక ఉపాధ్యాయురాలు పాల్గొనబోతున్న ఈ సందర్భంగా జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో నిలిపిన బాల మేధావులు జిల్లా కలెక్టర్ సన్మానించి విద్యా ర్థులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుకాదేవి తదితరులు ఉన్నారు.

# కట్టమైసమ్మ ఆలయంలో ఘనంగా చండీ హోమం

**- ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వెంకన్న**



కట్టమైసమ్మ ఆలయంలో ఛండీ హోమం నిర్వహిస్తున్న కౌన్సిలర్ దంపతులు

**షాద్‌నగర్, జనవరి 20, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో గల కట్టమైసమ్మ ఆలయంలో శనివారం మాస శివరాత్రిని పురస్కరించుకొని చండీహోమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మున్సిపల్ కమీషనర్ వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 22వ వార్డు కౌన్సిలర్ నడికూడ సరితాయాదగిరి యాదవ్ దంపతులుచే ఆలయ అర్చకులు రవిశర్మ అయ్యగారు, ఫణింద్రశర్మలు చండీ హోమంను జరిపించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... ఎంతో ఘన చరిత్ర ఉన్న ఈ ఆలయంలో నిర్వహిస్తున్న చండీ హోమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కౌన్సిలర్ దంపతులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కమీషనర్ వెంకన్నను శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కౌన్సిలర్ నడికూడ సరితాయాదగిరియాదవ్ మాట్లాడుతూ... మున్సిపల్ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరిని చల్లంగా చూడాలనే ఉద్దేశ్యంతోనే ఈ హోమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నల్లమోని భిక్షపతి ముదిరాజ్, ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు నడికూడా యాదగిరి యాదవ్, కార్యవర్గ సభ్యులు వంటల శ్రీను, శ్రీశైలంగౌడ్, బాస రాజు, వర్కలా నర్సింహులు, రాచమల్ల రమేష్, తులసి రామ్, మంగలి సురేష్, మధుసూదన్, వరకల నర్సింలు, వార్డు బీఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షుడు విప్పరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతం జేపీ దర్గా ఉత్సవాలు

**- వైఎస్సార్ టీపీ షాద్‌నగర్ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం**

**- జేపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎం.డి.ఇబ్రహీం

**షాద్‌నగర్, జనవరి 20, (ప్రభాతవార్త) :**
నియోజకవర్గంలోని ప్రజలందరిని సుఖసంతోషాలతో చల్లంగా ఉండేలా దీవించే జేపీ దర్గాలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఎంతో ప్రతిష్టతో ప్రార్థనలు చేస్తారని వైస్సార్ టీపీ షాద్‌నగర్ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం అన్నారు. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అయిన శనివారం దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రజలు చల్లంగా ఉండాలని, వారికి ఎలాంటి కష్టాలు రాకుండా చూడాలని ఆ భగవంతున్ని కోరుకున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి ఎంతో మంది భక్తులు ఇక్కడి వస్తారని, వారి కోర్కెలు తీర్చే దైవంగా జేపీ దర్గా ప్రసిద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. అల్లా దయవల్ల ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రంలో వైఎస్సార్‌టీపీ నాయకులు బూస జంగన్న, ఈదులపల్లి నరసింహా, జహంగీర్, ఆసీఫ్, నర్సింహా, రాము, ప్రకాష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**యాచారం, జనవరి 20 ప్రభాతవార్త**
గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రంగారెడ్డి జిల్లా క్యాలెండర్‌ను శుక్రవారం యాచారం మండల కమిటీ ఆధ్వర్యంలో వెటర్నరీ డాక్టర్ కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్‌పేట మల్లేష్ మాట్లాడుతూ జిల్లాలో గొర్రెలకాపరులు ఎదుర్కొం టున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం మొదటి విడతలో పెద్ద ఎత్తున అవినీతి జరిగి నందున రెండవ విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీతో ప్రారంభించాలని, ఫారెస్టు భూముల్లో చుట్టూ కంచె వేస్తూ కందకాలు తీస్తున్నారన్నారు. ఫారెస్టు భూముల్లోకి వెళ్లడానికి దారి సౌకర్యం కల్పించి జీవాలు మేపుకోవడానికి అవకాశం కల్పించాలని, ఫారెస్టు ప్రాంతాల్లో తొట్లు నిర్మించి నీటి సౌకర్యం కల్పించాలని, జిల్లాలో ఉన్న వెటర్నరీ డాక్టర్ పోస్టులను భర్తీ చేసి సీజనల్ వారీగా వస్తున్న రోగాలకు ప్రభుత్వం ఉచితంగా మందులును సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌర శ్రీశైలం, ఉపాధ్యక్షులు అచ్చన్న రమేష్, సహాయ కార్యదర్శి బర్ల మల్లేష్‌యాదవ్, ఉపసర్పంచ్ నక్క మహేందర్, సంఘం నాయకులు నక్క వెంకటేష్, గొరిగే బీరప్ప, రెడ్డమోని సత్యనారాయణ, జి. వెంకటేష్, శ్రీశైలం, వస్పరి యాదయ్య, నక్క పాండు, పర్వతాలు, శ్రీశైలం, బాషా తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## బస్సు వేళ్లల్లో ఇబ్బంది కాకుండా చూడాలి



సజ్జనార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సేవా ఫౌండేషన్ అధ్యక్షులు

**శంకర్‌పల్లి, జనవరి 20, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మండల కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు నిత్యం బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులకు, చిరువ్యాపారస్థులకు, ఉద్యోగస్తులకు, రైతులకు బస్సు సమయంలో ఇబ్బంది కాకుండా చూడాలని, బస్సుల సంఖ్య పెంచి మోకిలా వరకు ఉన్న బస్సు పాస్‌ను శంకర్‌పల్లి వరకు అనుమతించాలని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ వీసీ సజ్జనార్‌కు శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారిని పిలిచి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం సజ్జనార్‌ను ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్.నరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వేనేంద్రచారి, మహేందర్‌రెడ్డి, సభ్యులు ఇందూరి రాజు, కరాటే రవీందర్‌లు శాలువా కప్పి సన్మానించారు.

## రైతులు రైతుబంధు డబ్బులపై అపోహలు వీడాలి

**-దురుద్దేశంతో బ్యాంకుపై ఆరోపణలు -ఎస్‌బిఐ మేనేజర్ లవకుమార్**

**బొంరాస్‌పేట్, జనవరి20, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాలలో జమచేస్తున్న రైతు బంధు డబ్బులను బ్యాంకు పంటరుణాల క్రింద జమచేసుకుంటుందని కొందరు దురుద్దేశంతో ఎస్‌బిఐ బ్యాంకు బొంరాస్‌పేట్‌శాఖపై ఆరోపణలు చేస్తున్నారని వాటిపై ప్రజలు అపోహలు విడాలని మేనేజర్ లవకుమార్ అన్నారు. అయన మాట్లాడుతూ రైతుబంధు మొత్తాన్ని నిపివేయడం లేదా బకాయిల క్రింద సర్దుబాటు చేయడం లేదని అయన స్పష్టం చేశారు. రైతులు పొందిన పంట రుణపునరుర్ధరణలు, పంట రుణాల వలన కలిగే ప్రయోజనాలను వివరించడం అనేది బ్యాంక్ రోజువారీ కార్యకలపాలలో ఒక భాగం అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. రైతుబంధుకు పంట రుణాల పునర్దురణకు ఎలాంటిసంబంధంలేదన్నారు. ఎవరికైనా ఏదైనా సందేహం ఉంటే రుణాలు పొందిన రైతులు వివరణ కోసం బ్రాంచ్ మేనేజర్‌ను లేదా ఫీల్డ్ ఆఫీసర్ హరికిరణ్‌రెడ్డిని సంప్రదించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గోన్నారు.

**PUBLIC NOTICE**
**IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT L.B. NAGAR**
**O.S.No. 721 of 2022**
Between:
**M. Rama Rao and others ...Plaintiffs**
And
**The Tahsilder Rajendranagar and another ...Defendants**
To: Whom so ever it may concern
Please take notice that the plaintiffs herein have filed the above O.S. for Declaration, duly declaring them as the Legal Heirs and Successors of late Mocherla Sashikala, to succeed the scheduled A to D Properties mentioned in the above suit, as Legal heirs and successor of the same, as the plaintiffs herein are only the legal heirs and successors of late Mocherla Sashikala.
Therefore, the notice is given to above defendant and all concern, if any person or persons have got any objection, right or interest should appear and file the same at 10.30 am on 03.02.2023 before the above said Hon'ble Court, failing which the matter will be decided on merits.
(BY ORDER OF THE COURT)
**Sd/- M/s. K. SRINIVAS RAO, Advocate**
Sri Sai Nilayam, 9-1-1/36, Bapunagar, Langer House, Hyderabad. **Cell: 9440727044**

**PUBLIC NOTICE**
The General public is hereby informed that our client Shriram Finance Limited, Himayathnagar Branch, Hyderabad, is dealing with financing business in the course of business **SRI K. RAM REDDY S/o SRI K. MALLA REDDY,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.
**SCHEDULE OF THE PROPERTY**
All that the part and parcel of the Plot Bearing No.11, admeasuring an area of 116 Square Yards or equivalent to 96-97 Square Meters in Survey Nos.13 & 14/C, Situated at Thumkunta Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District and Bounded by: North: Plot No. 10, South: Plot No.12, East: 32'-0" Wide Road, West: Neighbours Land, security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.
**K. NAGA SRI VALLI**
**Advocate**
HIG-II, Block No.8, Flat No.5, Baghlingampally, Hyderabad-500044, Email: Nagasri_valli@yahoo.co.in Mobile: **9395375845**

**PUBLIC NOTICE**
The General public hereby informed that **Sri. YEDUGANI VINOD KUMAR S/o Late. Sri. Y. DASHARATHA,** aged about 48 years, Occ: Business, R/o. H.No.11-4-322/7, Chilkalguda, Secunderabad, Telangana State, has approached the Malkajgiri Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. YEDUGANI VINOD KUMAR** and no claim or no objection of any kind thereafter will be entertained.
**SCHEDULE OF THE PROPERTY**
All that the Portion of House Bearing No.13-33 (Eastern Side), (New H.No. 13-33/A/1), (PTIN No.1179011174), On Plot Nos. 70 & 1 Part, in Survey Nos. 247, 251, 253, 255, 260, 261, 262, 264, 250, 252 & 263, having a plinth area of 790 Sft., (RCC), together with the land admeasuring 185 Sq.yds, or 154.66 Sq.mts., out of 370 Sq.yds, Situated at NGO's Colony, Medchal Village, Medchal Mandal, the then Ranga Reddy District, present Medchal-Malkajgiri District, Telangana State and Bounded by: North: 30' Wide Road, South: Plot No.87, East: Plot No.71, West: Portion of House No.13-33.
**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

## ముందు చూపు కోసం...

**-కంటి వెలుగుకు చక్కటి స్పందన**



కంటి వెలుగులో కంటి అద్దాలను అందజేస్తున్న సర్పంచ్

**నందిగామ జనవరి20,ప్రభాతవార్త :**
సర్వేంద్రియానాం నయనం ప్రధానం...అంధత్వ నివారణకు ప్రభుత్వం ముందు చూపుతో తీసుకున్న అద్భుత పథకం కంటి వెలుగు కార్యక్రమాన్ని నందిగామ ఎంపిడిఓ బాల్ రెడ్డి అన్నారు. నందిగామ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఆరోగ్య తెలంగాణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ..కంటి వెలుగుతో అంధత్వం నివారిద్దామన్నారు. అంధత్వ రహితమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు దేశానికే ఆదర్శమన్నారు. భవిషత్ తరాల వారికి ఈ కంటి వెలుగు సత్ఫలితాలను ఇస్తుందన్నారు. స్క్రినింగ్ పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్, కంటి వెలు క్యాంపు ఇంచార్జ్ భరత్, హెల్త్ సూపర్ వైజర్ అమృత, సయ్యద్, ఎఎన్ఎంలు స్వరూప, సునిత, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, జనవరి 20, ప్రభాతవార్త :**
సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ చొరవతో లబ్దిదారునికి రూ.2లక్షలు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మంజూరు చేయించారు. కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ చొరవతో తిమ్మాపూర్‌కు చెందిన అనూషకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో రూ.2లక్షలు మంజూరు చేయించారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌కు చెందిన అనూష హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతుంది. దీంతో ఆమె వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి కింద రూ.2లక్షల మంజూరయ్యాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం కేసీఆర్ ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. సీఎం సహాయనిధితో కార్పోరేట్ దవాఖానాల్లో మెరుగైన వైద్యం పొందేందుకు పేదలకు కొండంత అండగా మారిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్, నర్సింహ్మారెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.

## కొత్తూర్‌లో బిజెపి నాయకుల పర్యటన



కొత్తూర్‌లో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

**కొత్తూర్, జనవరి 20, ప్రభాతవార్త :**
కొత్తూర్‌లో బీజేపీ నాయకుల పర్యటన ఎస్సీ కాలనీలో అల్పాహారం చేసిన షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జీలు జిట్టా బాలకృషా ్ణరెడ్డి మిథున్‌రెడ్డి. పార్టీ పటిష్టత లో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ కొత్తూర్‌లో శుక్రవారం పర్యటించారు. అందులో భాగంగా కొత్తూర్ ఎస్సీ కాలనీలో జిట్టా బాలకృ ష్ణారెడ్డి, నితిన్‌రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి అల్పాహారం చేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ.... షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలా లు మున్సిపాలిటీలో బీజేపీ ప్రతిష్టా నికి కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఎన్నికలు ఈ ఏడాది చివర్లో ఉన్నందున ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ కొత్త మున్సిపల్ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజుచారి, అమ్దాపురం నర్సింహగౌడ్, టి.గణేష్, శేఖర్‌గౌడ్, రణదీర్‌గౌడ్, మల్లేష్, సురేందర్, కృషా ్ణరెడ్డి, ప్రదీప్, బ్రీజేష్, బీజేపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉపాధి కోల్పోతున్న శాతవాహనులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-శాలివాన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్**

**తలకొండపల్లి జనవరి20,ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని కులవృత్తుల నమ్ముకున్న కులాలు ఉపాధి కొల్పోతున్నాయని కుమ్మరి హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ ,రాష్ట్ర కోశాధికారి ఆవంచ రాజలింగం అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో శాలివాన సంఘం మండల సమావేశం జిల్లా అధ్యక్షుడు మోహన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ...గ్రామాలలోని శాలివాహన కులస్తులకు ఉపాధి లేక అనేక ఇబ్బందులకు గురువుతున్నారని అన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం గ్రామంలోని సమాజం మొత్తం వీరు చేస్తున్న చేతీ వృత్తుల పనిముట్లపై ఆధారపడేవారని దాంతో వీరికి ఉపాధితో పాటు జీవనోపాధి కలిగేదన్నారు. ప్రస్తుతం గ్లోబలైజేషన్‌ల్లో అన్ని పనులు పెద్ద పెద్ద కంపెనీల చేతుల్లోకి వెళ్లాయయన్నారు. దాంతో కులవృత్తుల వారు కనీసం బతుకు దేరువుకు ఇబ్బందులకు గురైన పరిస్థితి నెలకొందని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిని కల్పించేందుకు చేయాలని తెలిపారు. ప్రతి కుల వృత్తిని నమ్ముకున్న ప్రతి కుటుంబానికి అద్భుత మార్థకంగా చేయూతని అందించి వారిని ఆదుకోవాలని తెలియజేశారు. అనంతరం శాలివాహన సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద, రాష్ట్ర కోశాధికారి ఆవంచ రాజలింగం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వీరయ్య, జిల్లా అధ్యక్షుడు మోహన్ కుమార్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాష్ట్ర నాయకులు కానుగుల శంకర్, యూత్ అధ్యక్షుడు ఆడాల గణేష్, మండల నాయకులు కానుగుల బాలకృష్ణ, కానుల రవి, కృష్ణ, మల్లేష్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



శాలివాహన సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర నాయకులు

## సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆర్థిక భరోసా

- రూ.14లక్షల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



ఎల్ఓసిని అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**తాండూరు, జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ అనారోగ్యంతో భాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక బరోసా కల్పిస్తుందని తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన నియామతుల్లా షరీఫ్ కుమారుడు అమానుల్లా (రిజ్వాన్, బాడీ బిల్డర్) ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్నాడు. చికిత్స కోసం ప్రభుత్వం నుండి సహాయం అందించాలని కుటుంబసభ్యులు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిని కోరడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార రూ.14లక్షలను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. అందుకు సంబంధించి శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, బిఆర్ఎస్ తాండూరు పట్టణ అధ్యక్షులు అప్పు(నయ్యూం)తో కలిసి బాధిత కుటుంబసభ్యులకు ఎల్ఓసిని అందజేశారు. అడిగిన వెంటనే ప్రత్యేక చోరవ తీసుకొని ప్రభుత్వం నుండి పెద్ద మొత్తంలో చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించడంపై ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలతో శరీర దృఢత్వం పెరుగుతుంది : ఎస్ఐ అరుణ్‌కుమార్



క్రీడలు ప్రారంభిస్తున్న ఎస్ఐ

**మర్పల్లి జనవరి 20,ప్రభాతవార్త :**
మర్పల్లి మండల కేంద్రంలో శుక్రవారం జడ్పిటీసి మధుకర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను మర్పల్లి ఎస్ఐ అరుణ్ కుమార్ జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శరీర దృఢత్వం,మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు టోర్నమెంట్ నిర్వహించడంతో విద్యార్థులకు మధ్య స్నేహ సంబంధాలు పెరుగుతాయని అన్నారు. క్రీడలు స్నేహ భరితంగా జరుగాలన్నారు. క్రీడాకారులు క్రీడతో పాటు విద్యలో రాణించాలని కోరారు. పరీక్ష రోజులు దగ్గర పడుతున్నాయని చదువుపై దృషి సారించాలని ఆయన కోరారు. జడ్పిటిసి మధుకర్ మాట్లాడుతూ... విజేతకు మొదటి బహుమతి 50వేల రుపాయలు రెండవ బహుమతి 25 వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో సహకార సంఘం మాజి చైర్మెన్ ప్రభాకర్‌గుప్త మండల ఉపాద్యక్షులు మెహన్‌రెడ్డి సోయల్ గఫర్ రాచన్న తదితరులు పాల్గోన్నారు

## కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలి



మన్మర్రిలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ దామోదర్

**షాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ డీఎంహెచ్ దామోదర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మన్మర్రి గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సర్వే ంద్రీయానాం నయనం ప్రధానం అని, శరీర అవయవాల్లో అన్నింటికన్న కీలకమైనవీ, ముఖ్యమైనవి కళ్లు అని అన్నారు. కంటికి వచ్చు జబ్బులను ఎప్పుడు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేది చూపు ఒక్కటేనన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు పద్మలత, గోపాల్‌రెడ్డి, మినోజోద్దిన్, గోపాల్, రమేష్, స్వప్నా తదితరులు ఉన్నారు.


## విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయాలి

..మార్వాడి యువమంచ్ అధ్యక్షులు మోహన్ బూబ్



విద్యార్థులను సన్మానిస్తున్న మంచ్ ప్రతినిధులు

**పెద్దేముల్, జనవరి 20, ప్రభాతవార్త:**
విద్యార్థులలో దాగియున్న ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్ళె భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని మార్వాడి యువమంచ్ అధ్యక్షులు మోహన్ బూబ్ అన్నారు. రాష్ట్ర స్థాయి సోషల్ ఫోరం టెస్ట్‌లో ప్రతిభను చాటిన కెజిబివి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మహేశ్వరీతో పాటు అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన గాయత్రిని శుక్రవారం తాండూర్ యువమంచ్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోహన్ బూబ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులలో మట్టిలో మాణిక్యాలు ఉన్నారని, వారిలో ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి చేర్చాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలకు క్రికెట్ కిట్‌ను మంచ్ సభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ప్రోత్సహించిన ప్రత్యేక అధికారి రాజేశ్వరిని, సోషల్ టీచర్ ఉమారాణి, పీఈటి గోపిక తదితర ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచ్ ప్రతినిధులు అనిల్ సారడా, అరుణ్ సారడా, పవన్ సోని, ముఖేష్ సోమాని, సోషల్ వర్కర్ వెంకట్, మండల పిఆర్‌టియు అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, సంగమేశ్వర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



విష్ణువర్ధన్‌రెడ్డికి సన్మానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కొడంగల్ నియోజకవర్గంను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,జనవరి 20ప్రభాతవార్త**
కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తు ఆదర్శంగా తీర్చి దిదద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కొడంగల్,కోస్గీ మండల కేంద్రాల్లో పర్యటించారు. అనంతరం బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,మద్దూర్ మండలాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పట్టణంలోని శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి,గాడిబాయి శివాలయం,బండల ఎల్లమ్మ ఆలయంతో పాటు అయ్యప్ప స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖయలో తరలివచ్చి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులు,మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గానికి అత్యధిక నిధులు రాబడుతు గతంలో ఎన్నడూ లేని విధంగా కొడంగల్ అభివృద్ధికి కృసి చేస్తున్నట్లు తెలిపారు.కార్యకర్తలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అలాగే పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర బీఆర్ఎస్ కార్యకర్తల సందడి నెలకొంది.



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

## విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చిననాడే సంఘంలో మంచి గుర్తింపు

### డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి



పూడూరు మండలం కంకల్ జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను అందజేస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,తదితరులు

**పూడూరు, జనవరి 20, ప్రభాతవార్త :**
విద్యార్థులు చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిననాడే సంఘంలో మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు.బిఎంఆర్ ట్రస్టు అద్వర్యంలో శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి,చెన్‌గోముల్,కడ్మూరు,కంకల్,పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాల జిల్లా పరిషత్తు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ (గైడ్స్)ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నా అత్యధికశాతం పేద వర్గాలకు చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించడం జరుగుతుందని వివరించారు.ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తనవంతు సహాకారంగా బిఎంఆర్ ట్రస్టు తరపున స్టడీ మెటీరియల్స్‌ను అందజేస్తున్నామని, వచ్చే రెండు నెలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా మండల స్థాయిలో అవగాహనకోసం ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మదాస్,మాజీ జడ్పీడిసి సత్యనారాయణరెడ్డి,సొసైటీ డైరెక్టర్ శ్రీశైలంగౌడ్,నాయకులు భాస్కర్‌రెడ్డి, రాజేందర్ గౌడ్,బుయ్యని నర్సింలు,వీరన్న, వెంకట్‌స్వామి గౌడ్,అబ్జల్, సల్లావుద్ధీన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంచ్ వ్యవస్థాపక దినోత్సవం

**తాండూరు, జనవరి 20, ప్రభాతవార్త:**
అఖిల భారత మార్వాడి యువమంచ్ 39వ వ్యవస్థాపక దినోత్సవాన్ని తాండూరులో ఘనంగా జరుపుకొన్నారు. వేడుకల్లో భాగంగా పట్టణంలోని బాలాజి మందిర్‌లో మంచ్ మాజీ అధ్యక్షులు సన్ని అగ్రవాల్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోమంచ్ అధ్యక్షులు బ్రిజ్ మోహన్ బూబ్ మాట్లాడుతూ.. 1977లో గౌహాటిలో మంచ్ ఆవిర్భావం జరిగిందని గుర్తు చేశారు. గత 39 ఏండ్లుగా మంచ్ ఆద్వర్యంలో అనేక సేవాకార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. దేశంలోని 729 బ్రాంచ్‌లలో 60వేల స్వచ్ఛంధ సేవకులతో సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చలివేంద్రాలు, రోగులకు ఆక్సిజన్ సదుపాయం, రక్తదాన శిబిరాలు, వికలాంగులకు కృత్రిమ అవయవాల అమరికి తదితర సేవాకార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందని వివరించారు. నిరుపేదలకు మంచి సేవలు అందించడమే మార్వాడి యువమంచ్ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిదంగా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఆరోగ్య శాఖ అధికారి అరునకుమార్ అభ్యర్థన మేరకు క్షయ వ్యాధి గ్రస్థులైన 5మంది రోగులకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. 6నెలల వరకు వారికి ఉచిత పౌష్టికాహార కిట్లను అందజేస్తామని మంచ్ ప్రతినిధులు పేర్కొన్నారు. అనంతరం పెద్దెముల్ మండలం మారెపల్లి కెజిబివి పాఠశాలలో క్రికెట్ కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అదే విదంగా పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థి మహేశ్వరి సాంఘి కశాస్త్రంలో రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు, అథ్లెటిక్‌లో ఎంపికై న గాయత్రిని మంచ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచ్ కార్యదర్శి కిషన్ రాఠి, కోశాధికారి అరుణ్‌సారడా, ఉపాధ్యక్షులు అనిల్ సారడా, సహ కార్యదర్శులు కరన్‌జైన్, శ్రీగోపాల్‌రాఠి, పవన్‌సోని, దిపక్ గగరాణి, మహేష్ సారడా, సన్ని అగ్రవాల్, దినేష్ పర్తాని, రమాకాంత్ పండిత్, లక్ష్మినారాయణ బూబ్, మధు సోని, ముకేష్ సోమాని, సూర్య ప్రకాష్ సోమాని, సమాజం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మంచ్ ప్రతినిధులు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తాడో పేడో తేల్చుకోవాలి

- ఎంఎస్‌పీ మహాజన సోషలిస్టు పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ నాయకుడు మద్దిలేటి మాదిగ

**షాద్‌నగర్, జనవరి 20, (ప్రభాతవార్త) :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని ఎంఎస్‌పీ మహాజన సోషలిస్టు పార్టీ ముఖ్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని ఓ హోటల్ సమావేశం హాల్‌లో ఎంఎస్‌పీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా అనాథ పిల్లల అనాథ ఆశ్రమాలను ఏర్పాటు చేస్తామని వారి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుపై ఒత్తిడి తీసుకురావాడానికి ప్రతి ఒక్కరు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. మొన్న జరిగిన బెంగుళూరు మహాసభలో మందకృష్ణ మాదిగ ఈ వ్యవహారంపై ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడానికి పిలుపునిచ్చారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వంపై తాడో పేడో తెల్చుకోవాలన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విధంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలపై ఎలా ఒత్తిడి తీసుకురావాలో అనే అంశాలపై చర్చించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి జాతీయ నాయకుడు మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డిజిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నర్సింములు, ఎంఎస్‌పీ మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ పార్టీ నాయకులు ఆయా మండలాల అధ్యక్షులు, ఇంఛార్జీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ



మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పూలబొకే అందజేస్తున్న సర్పంచ్ ఉదయశ్రీ

**యాచారం, జనవరి 20 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి, నందివనపర్తి సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ప్రగతి నివేదన యాత్ర స్థలాన్ని పరిశీలించిన మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి




యాత్ర స్థలాన్ని పరిశీలిస్తున్న మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

**యాచారం, జనవరి 20 ప్రభాతవార్త**
ఈ నెల 22న మండల పరిధిలోని నందివనపర్తి గ్రామం నుండి ప్రారంభించనున్న ప్రగతి నివేదన యాత్ర స్థలాన్ని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి స్థానిక పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాష, నాయకులు వణ్యవత్ రాజునాయక్, బిలకంటి శేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, జెర్కొని రాజు, జానీపాషా, కాజు, శివ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ మృతిపట్ల సంతాపం

**కొడంగల్,జనవరి 20ప్రభాతవార్త**
మండల పరిధిలోని రావులపల్లి వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న ఆశప్ప మృతిచెందడం పట్ల తహాశీల్దార్ బుచ్చయ్య,రెవెన్యూ సిబ్బందితో పాటు వీఆర్ఏల సంఘం జిల్లా జేఏసీ కోకన్వీనర్ టీ.గోపాల్ తదితరులు సంతాపం తెలిపారు.గురువారం అర్ధరాత్రి మృతిచెందంతో విషయం తెలుసుకున్న వీఆర్ఏల సంఘం నాయకులు,రెవెన్యూ అధికారులు శుక్రవారం తహాశీల్దార్ కార్యాలయంలో మౌనం పాటిస్తు సంతాపం తెలిపారు.అనంతరం మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్,వీఆర్ఏలు గోపాల్,బాబు ప్రవీణ్, వెంకటయ్య,జి.వెంకటయ్య తదితరులు ఆశప్ప అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందించారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

**కొడంగల్,జనవరి 20ప్రభాతవార్త**
కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు పాతకొడంగల్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త గొల్ల చెన్నప్ప మృతి చెందడంతో ఆయన అంత్యక్రియల నిమిత్తం మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు తార్యానాయక్‌లు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్బంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు మల్లేష్ ఉన్నారు.

## మున్నూరు కాపు క్యాలెండర్ ఆవిష్కరణ

**మేడ్చల్, జనవరి 20. ప్రభాతవార్త :**
మేడ్చల్ మున్సిపల్ మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు శుక్రవారం మేడ్చల్‌లో ఆవిష్కరించారు. పట్టణంలోని శివరామ కృష్ణ జ్ఞాన మందిరంలో కుల సంఘం పెద్దలు సమావేశం ఏర్పాటు చేసుకుని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య, ముప్పిరెడ్డిపల్లి సర్పంచ్ పెంటయ్య, రాష్ట్ర కోశాధికారి విష్ణు జగత్, నాయకులు మురళీధర్, రఘురాం, నాగరాజు, రాంగోపాల్,కన్నా, సురేష్, వేణు, రవీందర్, ప్రభాకర్, రాంప్రసాద్ పాల్గొన్నారు.



సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్నూరు కాపు సంఘం నేతలు

## సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

..పశువైద్యాదికారి డాక్టర్ వెంకట్‌రాజు



రైతులకు మందులను అందజేస్తున్న పశువైద్య సిబ్బంది

**పెద్దేముల్, జనవరి 20, ప్రభాతవార్త:**
పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా వాటి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాదికారి డాక్టర్ వెంకట్ రత్నం అన్నారు. సత్య సాయి సేవాసమితి అధ్వర్యంలో శుక్రవారం పెద్దేముల్ మండలంలోని జనగాంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్ రత్నం మాట్లాడుతూ పశువైద్య శిబిరంలో 38 ఆవులకు, 25 గేదెలకు, 195 గొర్రెలకు, 207 మేకలకు వైద్యం చేయడం జరిగిందని అన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పున్నయ్య,సీనియర్ నాయకులు ముకుంద్‌రెడ్డి, పెంటప్ప, పశువైద్య సిబ్బంది చంద్రశేఖర్, శేఖర్, నరేందర్, ఇమ్రాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**షాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని షాబాద్ ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని మన్మర్రి, చందన్‌వెల్లి గ్రామాల్లో కంటి వెలుగు పథకాన్ని షాబాద ఎంపీడీవో అనురాధతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరి కళ్లు బాగుండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికి కంటి వెలుగు పథకాన్ని చేపట్టిందన్నారు. 100రోజుల వరకు అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వారికి ఉచితంగా మందులతో పాటు అత్యవసరమైతే కంటి అద్దాలు అందిచనున్నట్లు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు కంటి వెలుగు పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం మండలంలో విస్తృతంగా కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కంటి వెలుగు స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, సుహసి, డాక్టర్లు శ్రీనివాస్, వరలక్ష్మి, మీనాకోద్దిన్, వైద్య సిబ్బంది బాల్‌రామ్, గోపాల్, నవీన్, సువర్ణ, స్వప్న, రమేష్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

## విద్యార్థులందరూ తల్లిదండ్రులు గర్వపడేలా చదవాలి

-ఎంపిటిసి తాండ్ర లక్ష్మమ్మ




పాఠశాలకు వంట గిన్నెలను అందజేస్తున్న ఎంపిటిసి తాండ్ర లక్ష్మమ్మ

**యాచారం, జనవరి 20 ప్రభాతవార్త**
విద్యార్థులంతా తమ తల్లిదండ్రులు గర్వపడేలా చదవాలని ఎంపిటిసి తాండ్ర లక్ష్మమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మద్యాహ్న భోజనం వంట చేయడానికి గిన్నెలు సరిపోవడం లేదని ఎస్ఎంసి వైస్ చైర్మన్ సంధ్య పేర్కొనడంతో ఎంపిటిసి తాండ్ర లక్ష్మమ్మ తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసిన వంట గిన్నెలను ప్రధానోపాధ్యాయుడు సాల్మన్‌రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా నాశనమైందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, సరిపడా వంట గిన్నెలు లేవని, స్కూల్‌లో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని, తరగతి గదులు శుభ్రం చేయడానికి స్కావెంజర్లు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సమస్యలను పట్టించుకోకుండా విద్యార్థులు శ్రద్దగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేష్, సల్మాన్‌రాజు, మాజీ ఉపసర్పంచ్ బండి యాదయ్య, గ్రామస్తులు లిక్కి పాండురంగారెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనురుద్రరెడ్డి, వార్డు సభ్యులు సరస్వతి, ఎస్ఎంసి చైర్మన్ భిక్షపతి, వైస్ చైర్‌పర్సన్ సంధ్య, నర్సింహ, శ్రీనివాస్, దానయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయండి




విలెకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 20,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈ నెల 26వ తేది నుంచి చేపట్టబోయే హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలెకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో యాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ నెల 26వ తేదిన మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను అరికట్టెందుకు కాంగ్రెస్ ఉద్యామాలు చేయకతప్పదని అన్నారు. ప్రజల పక్షాణ నిరంతరం పోరాటం చేసేందుకు పార్టీ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ విలెకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మిడియా ఇంచార్జీ అన్వర్, నాయకులు అంజనేయులు, నర్సింహులు, దామోదర్, యాదగిరిగౌడ్, వెంకటయ్య, ఎల్లేశ్వర్, రఘురాములు, శివకుమార్, భాస్కర్, సురేందర్, మల్లెష్, ఆజాం, తదితరులు పాల్గొన్నారు.

## రెండు షాపుల్లో చోరీ

**షాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :**
రెండు షాపుల్లో చోరి జరిగిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ స్టేజీ వద్ద రెండు దుకాణాలు కిరాణం, బట్టల దుకాణం ఉదయం షాపుల యజమానులు వచ్చే సరికి షటర్లు తీసి ఉన్నాయి. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. షాపుల్లో బియ్యం బస్తాలు, నూనె, నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. షాపు యజమానులు ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్‌ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



చోరికి గురైన బట్టల దుకాణం